ఆలోచించెనోగాని నవ్వుతో భర్తతో, "శేష్! మంచిపనే చేసేరండీ! నాక్కూడా అక్కడుండటం యిష్టంలేదు. హాయిగా కాశీ వెళ్దాం!" అంది.

"కుదిరిందా బుద్ధి!"

"బాగుంది! ఇప్పటికైనా రావద్దా, పోనీ దానికేంగాని నాకు యిక్కడి దాహం వేస్తున్నాది! చాలా రాత్రిఅయినట్టువుంది. వర్లాకిబుడి ప్యాసింజరు యింకాఅరగంటకాని బయలుదేరదు. ఆకొళాయికి వెళ్లి మంచినీళ్లు మరచెంబుతో తెస్తురూ"

శాస్త్రి మోహినిలొంగుబాటునకు సంతసించి, వెంటనే మరచెంబు పట్టుకొని ధీమాగా నడచుకొనుచూ కొళాయిదగ్గరకు పోయెను. అతడు వెళ్ళుట గమనించి యామె (మోహిని) ట్రంకును చేత బట్టుకొని తనకొరకు వేచియున్నదొరవలె నొప్పు మన్మథరావుని కలుసుకొని కాకినాడపోవుబండిలో నింటరు తరగతిసందునెక్కి తలుపుల నుమూసి వేసింది అంతలో ఘంటమోగెను. రైలుబయలు దేరి పోవుచుండెను.

* * * *

అంత శాస్త్రి గబగబ మరచెంబుతో నీరుబట్టుకొని, తనసామానుండు తావునకు వచ్చెను. భార్యకనబడుటలేదు. వెఱ్ఱిముఖం కంగారుపడుతునాడు, సామాన్లుజూడగా ట్రంకులేదు. అంతనె తీనోరు మొత్తుకొనుచు, "అయ్యో! రంకుముండా యెంతపని చేస్తివే! నాబండారము తబయటపెట్టేవా!" అనుచు ఒక ఓరొద. అక్కడున్న ప్రయాణీకులంతా యీవింతజూచి ఆశ్చర్యమును పొందేరు.

ఇంకా అచ్చటుంటే పోలీసుబాధ యుంటుందని, గుట్టు దాచుదామనుకొన్న వెఱ్ఱివెంకటశాస్త్రి భార్యచే వంచింపబడి తనసామానుతో ప్రయాణము చేసుకున్నాడు. తన కక్షిదారులంతా పూర్వంకన్న వెక్కిరింతలూ మొదలెట్టారు. కొంతకాలం విఱ్ఱవీగుతూన్న వెంకటశాస్త్రి పామునకు కోఱలు తీసినట్లుగా, వృశ్చికానికి ముల్లు తీసేసిన విధాన అయిపోయేడు, హాయిగా మోహిని డబ్బుతోసహా మన్మథరావుతో ఉడాయించింది. ఇంతకీ మంచిఅయినా, చెడ్డయినా స్త్రీమూలాన్నే గదా! బండారం బైలయిందాలేదా! ......

—నడిమింటి గుంపస్వామి.

---

# మాయింట్లోనే

కాలం మారిపోయిందన్నారు. ఇవి పూర్వంరోజులు కావని చాటిస్తున్నారు. ఇది నవీనప్రపంచకమని మొఱపెడుతున్నారు. ప్రతివస్తువలోను నవీనలక్షణాలు కనబడుచున్నవని నొక్కిచెప్పడం మొదలెట్టారు. కాలంతోపాటు మనము కూడా మారాలన్నారు. నాకు చిన్నతనం.

ఆమాటలు నాకేమి బోధపడలా. "ఏమిటి రాతీ గందరగోళము-కాలము ఎక్కడమారిపోయిందిరా?" అని ఆలోచించి మాయింట్లో గడియారం వైపుచూశా, కాని మామూలుగానే తిరుగుతున్నాయి చిన్నముల్లు పెద్దముల్లూను. గది యివతలకు వచ్చి సూర్యుడిని చూశా, వాడుచాలా దూరాన్నే ఉన్నాడు. మాయింటికే మహాప్రమాదం జరగలా. నుదురుమీద అరిచేయిని పాకిస్తూ ఏకదృష్టితో కళ్ళనునిలబెట్టి నిశ్చలంగా దీర్ఘాలోచన చేశా. ఏమీ తేల్లేదు. సరే

ముందుముందు తెలుస్తుంది గాబోలు. యింకా మనకు కుదరికనంగదా అని ఊరుకున్న వాణ్ణి.

యిప్పుడు నాకు ఇరువై ఏళ్లు వచ్చాయి. చదువు చెన్నపట్నంలో సాగిస్తున్నా. గృహశాస్త్రములో నామకాం. ఇంటరుమీడియేటు పరీక్షలని మధ్యరకంగా చదివా. అనుకున్నట్టే మొదటిచాన్సు తన్నేసింది. ఎలాగ మనకి ఎమ్. ఎస్. ఎమ్ మీద ప్రయాణం ఉంటుంది.

ఆరికాలు దురద పెడుతూంది అనుకున్నా, అడగడం తరువాయిగా హంగులన్నీ ఉంటే. ఎన్ని సంవత్సరాలైనసరే, ఎంతదూరమైనాసరే! మార్చి సెప్టెంబరు బళ్ళమీద ప్రయాణం సాగిస్తూనే వుంటాం.

చెన్నపట్నం వెళ్లిన మొదటిరోజుల్లో నాకు నిద్రకి సగము తెరిక అయింది. బస్సులరొక్క బుస్సుబుస్సు ధ్వనులు చెవుల్లో దోమల్లా ఉండేవి. రాత్రి బాంబువేస్తే ప్రక్కలో పోటు పొడిచినట్లయ్యేది. అంచేత తరచూ ఉలికిపడే వాణ్ని. “ ఏంలేదు పడుకోండి ” అని ప్రేమపూరితమైన కోమలగాత్రంతో మాఆవిడ మాట్లాడితే ఎవరో జోకొట్టినట్లు నిద్దరపోయే వాణ్ణి. ఒకరాత్రి “ రాజ్యం ” అని కేకవేయడం మొదలుపెట్టా! “ ఇంతపిరికితనం ఏమిటండీ మొగాళ్ళయుండి కూడా ఇక్కడే ఉన్నానుగా నాపాటి ధైర్యం లేదే ” అని శాంతంగా చెప్పేది. ఒకరోజున 11 గంటలదాకా చదువుతున్నా మాఆవిడ ఒక కునుకుపోయి లేచి “ ఈపాటికి పడుకోండి మీకు నిద్దర అవసరము. ప్రతిరోజు కలవరించడమే ఉలికిపడడమే ఏమేనా వస్తే యిక్కడ ఎవరుచేసేవారు లేరు ” అని చీవాట్లు పెట్టేది.

ఉదయాన్నే నేనుసరిగ్గా ఆరుగంటలకు లేచి మొహం కడగడం నాకు తప్పనిసరి. మాఆవిడ ప్రతిరోజు 8 గంటలకు లేవడం అలవాటుచేసుకుంది. నేనేమీ అనడానికి వీల్లేదు.

ఏమేనా అంటే తెల్లవార్లు మీగురించి నాకు నిద్దరలేదని సాధిస్తూఉండేది. నేనేముందర స్టౌవు (Stove) వెలిగించి నీళ్లుపడేసి డికాక్షనువేసి కాఫీతయారుచేయడం తరువాయిగా రాజ్యం త్వరగా మొహము కడుక్కొని అడావిడిగా వచ్చి కాఫీకలిపి వెండిగ్లాసులో పోసి నాకుయిచ్చేది. 9 గంటలు కొట్టగానే కబుర్లమానేసే వాళ్ళము. నేను కూరతరిగియిస్తే బ్రహ్మానందపడేది మారాజ్యం. కూరతరగడం ఎంతసేపని చెప్పి తరిగియిచ్చేవాణ్ని. భోజనాలయ్యేవి. రీడింగు రూముని నిర్మించిన గదిలోకిపోయి చదువుకునేది. రాజ్యం ఫోర్తు ఫారము చదివి మానేసింది. ఇప్పుడుఏలాగైనా ప్రైవేటుగా మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసవ్వాలేనని శ్రద్ధగా పుస్తకాలన్నీ చదివింది.

నాపుస్తకాలు నేను చదువుకొనే వాణ్ని. మధ్యాహ్నం టిఫిను ఏకోమలవిలాస్ నుండో తెప్పించేవాళ్ళము మళ్ళీ కాఫీతయారు చేయడం నావంతు-గ్లాసులో పోసి యివ్వడంమాత్రం ఆవిడవంతు. ఇలా అరవచాకిరీ చేయించుకున్నా. నేనంటే దేవుడిమల్లె చూచుకునేది నాభార్య.

అలా జరిగిపోయాయి 9 నెలలు. మరీచాన్సులో కంప్లీటు చేశాయింటదు. జూన్ లో మాఆవిడ మెట్రిక్యులేషన్ ప్యాసయినట్టు పేపర్లు ప్రకటించాయి. ఆగష్టులో మాకో చిన్నఅబ్బాయి పుట్టాడు. మాఆనందానికి మితంలేదు. పిల్లలుపుట్టిన తర్వాత ఇంక చదువేమిటనుకున్నాను. ఆలోచించాను. పిల్లలున్న వాళ్లు ఫస్టుక్లాసులో వచ్చారు వాళ్లు నాయెదుట నిల్చున్నట్లయింది. ఏమోమ

324

నకీ అలాంటిఖాన్ను ఉంటుందేమో ఎవడుమాచో
చ్చాడని బి. ఎ క్లాసులో ప్రవేశించా. రాజ్యం
ఉద్యోగంకోసం ప్రయత్నించింది. హైస్కూలు
లో మాష్టరుపని అయింది. పోస్టుఖాయము.
మాఅబ్బాయికి 6 నెలలు వచ్చాయి. యింటిద
గ్గఱ వంటలేదు, హోటలునుంచే కేరియర్ టి
ఫిన్ కాఫీ. కాఫీపెట్టడం ఉద్యోగం తప్పిపోయిం
దని సంతోషపడ్డాకాని కుర్రాడ్ని ఎత్తుకో మో
యవలసి వచ్చేది. నేను కాలేజినుంచి రావడం
మొదలు మళ్ళీపోయేదాకా నా చంకదిగడు. మా
అబ్బాయి రాజ్యందగ్గర అట్టినే ఉండేవాడుకాడు.
అదృష్టవంతురాలు వాడికి పాలిస్తేగదు ఆవిడ.
డబ్బాపాలేగా ఏపుస్తకంలోనో ఆడవాళ్ళు పిల్ల
లకు పాలివ్వగూడదను. ఆరునెల లయిన తర్వాత
అని చదివిందిట. అదిఫేషనని మానేసింది పాలివ్వ
డం. ఇంక పిల్లాడికి తల్లెందుకు జ్ఞాపకం ఉంటుది.
హైస్కూలునుంచి నాలుగున్నరకు తిరిగివచ్చేది.
కుర్రాడిని ముద్దులాడి పుయ్యాల్లో కూలేసేది

ఇలా గడచిపోయేయి రెండేళ్ళు.

నేను సెకండుక్లాసులో బి.ఏ. ప్యాసయినాను.
నా కెవడిస్తాడు ఉద్యోగం. మాఆవిడ ఆడది కా
బట్టి పాసయిందో లేదో అలాగ ఆర్డరు వచ్చింది.
ఇప్పుడు 50 రూ జీతమయింది.

ఒకనాడు రాత్రి మాఆవిడ దగ్గరకువచ్చి పక్క
నకూర్చుంది. ఇలావినండి అంది "ఏమంటే మనకి
రత్నంలాంటి కుర్రాడు కుర్రది పుట్టారు. వీళ్ళిద్ద
రు మనకిచాలు. ఇకొద్దు. మనము "బర్తుకంట్రో
లు" మొదలపెట్టాలి. నేను చెప్పినట్టుచేస్తే మీ
రు ఉద్యోగము చెయ్యనక్కరలేదు. నేనుగడించి
తెస్తాను. మీరు యింట్లో చూస్తూ ఉండండి" అని
మధురమైన గాత్రంతో పలికింది.

అలాగే అనక తప్పిందికాదు. ఏమాట్లాడినా
యిప్పుడు మాఆవిడపైన, నేను క్రింద. చూశారా
ఎలా మారిపోయిందో! కాలంమారిపోవడమం
తా అసత్యంకాదు. మనయింట్లోనే మారిపోయిం
దంతా అనుకొని కాలముగడుపుతున్నా.

—జె. వి. రమణారావు.

---

# ఆశాభంగము

రామారావు పోస్టాఫీసులో గుమాస్తా. అత
నికి ఏబదిరూపాయలు జీతం. 30 ఏళ్లుంటాయి
పిల్లలులేరు. అతను అతనిభార్యయే. రామారా
వొక గ్రాడ్యుయేటు, మంచి తెలివైనవాడు. అతని
భార్య చక్కనిది. ప్రియతమాంబని తయారుచేసి
సరీగా ఫస్టులిస్టులో వేసయేట్లు చేశాడు భర్త
ఎస్. ఎస్. యల్. సి. క్లాసులో.

వేణీప్రసాదుడు సుగుణఖని. పాతికేళ్లుంటా
యి. పట్నంలో పట్టపరీక్ష చదువుతూన్నాడు.
మంచి తెలివైనబుర్ర. వేసవికాలపు సెలవలిచ్చా
రు. ఇంటికొచ్చేశాడు. తండ్రికి వేణీప్రసాదుడనిన
అమిత గారాబము. ఒక్కడే సుతుడు. వీడొక
భావకవి. మంచి వ్యాసకారుడుకూడ. అందుచేత
అనేక పత్రికలసంపాదకు లతన్నికలసి వ్యాసము
లుపంపుడని కోరతూండేవారు. అతడు నిరాడం
బరజీవి. ఒక ఖద్దరుచొక్కా, పంచా, ఇది అతని
వేషం. తండ్రి వివాహము చేస్తానన చదువైతే
గాని చేసుకోనన్నాడు.

వేణీప్రసాదుడు పొరుగుసేగవక రామారా
వింటికి పోతూండేవాడు ఉబుసుపోకకు. అతడనిన
రామారావునకుకూడ యిష్టము. రా[illegible]ను ప్రి
యతమాంబకుకూడ అతనితో చొరవకలిగింది.